# ముందడుగు వెయ్యాలి

రచన:
ఆది జయలక్ష్మి

ప్రది జనవరి నెల 11-వ తేదీన మా వూరికి బయల్దేరాను.

ఎందుకంటే మాది నెల్లూరుజిల్లాలోని ఒక పల్లెటూరు. సంక్రాంతికి చాలా బాగా జరుపుకొంటారు. నేను ప్రతి సంక్రాంతికి ఎక్కడ వున్నా ఆ పండుగకు తప్పని సరిగా వెళ్తాను. నేనే కాదు, మా వూరిలోని వాళ్ళు అక్కడక్కడ వుద్యోగములు చేస్తున్న వారందరూ ఆ పండుగకు హాజరవుతాము. ఆ పండుగ మాకు చాలా ముఖ్యమైన పండుగ. నేను ఈ సంవత్సరం కూడా సంక్రాంతికి బయల్దేరాను. నాకు ఒక్కగా నొక్క చెల్లెలు కనుక నాకుగానీ, మా అమ్మకు, తాతయ్యకు, తమ్ము ల్లిద్దరికీ చెల్లెలు రాధ అంటే చాలా మక్కువ. ఎందుకంటే మా రాధ ఇల్లుదాటి ఎక్కడికి పోదు సరికదా. మగజాతంటే యెక్కడ లేని భయం! మా వూరిలోకి పెండ్లి చూపులకై వచ్చిన వారు ఎవర్నన్నా మా రాధ గురించి అడిగితే వాళ్లు 'ఓ ఆ అమ్మాయా, అమ్మాయికేం చాలా మంచి పిల్ల. కట్నం-కానుకలు లేకుండా బ్రహ్మాండంగా చేసుకోవచ్చు' అని కొందరంటారు. కొందరికి మా చెల్లెలిని చూస్తే అసూయ. ఆ వూరిలో ప్రతి ఒక్కరికీ తెలుసు మా రాధ గురించి. మా చెల్లివల్ల మా ఇంటి వారిని, ఇంటినీ పొగుడుతూ వుంటే మాకు గర్వంగా వుండక, మరేముంటుంది?

మావూరు చేరాను. ఏ యిల్లు చూసినా పెయింటు వేసి తెల్లగా, రంగులు రంగులుగా కనిపిస్తున్నాయి. మా యింటికి వెళ్ళేసరికి అందరూ తాతయ్యతో సహా పండుగ పనులలో వున్నారు. నన్ను చూసి మా రాధ, చిన్న తమ్ముడు ప్రభాకర్, 'హాయ్, అన్నయ్యా' అంటూ నా చేతిలోని బ్రీఫ్ కేస్ 'నాకంటే నాకు' అని పోటీ పడసాగారు. నేనూ, మా పెద్ద తమ్ముడు రవి నవ్వసాగాము. మా అమ్మ 'ప్రభా, అక్కకిచ్చేయి' అంటూ అరిచింది. మా అమ్మ అరిచేసరికి వాడు విసిరికొట్టినట్లు దాన్ని వదిలేసాడు. రాధ వాణ్ణి వెక్కిరిస్తూ లోపలికి వెళ్ళింది. రాధను చూస్తే ఎందుకో తగ్గిపోయి నీరసంగా, సన్నగా వున్నట్లనిపించింది. మా అమ్మ నడిగితే, 'అదా వుండు చెప్తాను' అని లోపలికెళ్ళి కాఫీ తెచ్చి తాగమంది. తాగిన తర్వాత ఇలా అంది.

* * *

"రాధకు జ్వరం వచ్చి అందరినీ భయ పెట్టేసింది. రాత్రి పడుకునే ముందు బాగానే వుంది. ఉదయం లేవలేనట్లుగా వుంటే సరే మంచినీళ్ళు తేవాలి కదా అని లేచి బింది తీసుకొంది. నేను అది నీరసంగా వుండటం చూసి 'వద్దులే, నే తెస్తాను. లేకుంటే మన చింతాలమ్మను పిలిచి తెమ్మంటాను' .... (చింతాలమ్మ అంటే గిరిజనులామె. ఆమె, ఆమె భర్త మాకు పొలం పనులకుగానీ, ఇంటిపనులకుగానీ వస్తారు) అన్నాను. 'పర్వాలేదులే బాగుంది తెస్తాను' అని వెళ్లింది. నాకేమో అనుమానంగానే వుంది. కొద్దిసేపు అయిన తర్వాత వెళ్ళాను. మంచినీళ్ళంటే గిరిజనవాడలో వుంది మంచినీళ్ళ 'బోరు'. అక్కడికి వెళ్లి తెచ్చుకోవాలి కనుక వెళ్ళి నీళ్ళు బోర్లు కొట్టబోతే ఊపిరాడనట్టు, గుండె పట్టేసినట్లుగా వుండి 'బోరు' కొట్టలేక, కొట్టలేక ఎలాగో బిందిని చంక నెత్తుకున్నదట! అడుగేస్తే భారంగా, బరువుగా, కళ్లు బైర్లు కమ్మినట్లయిందట! నేను చింతాలమ్మ వుండేది అక్కడే కనుక, పిలిచి విషయం చెప్పాను. పాపమామె గబగబా వెళ్లి రాధ బింది తీసుకొని 'ఒంట్లో బాగా లేనప్పుడు ఎందుకొచ్చావమ్మా! చూడు ముఖమెలావుందో, అయ్యో! వళ్ళు కాలిపోతోం దేమిటమ్మా! నే నున్నాను, అమ్మ వుంది; మా ఆయనా వున్నాడు, ఇంతమంది యుండగా, నీ కెందుకీ కష్టం!' అని బింది తీసుకొంది. రాధ ఇక నడవలేనట్లుగా పడిపోతా నేమో అన్నట్లుగా, నడుస్తూ వుంటే కళ్ళు తిరుగుతున్నట్లుగా, వచ్చే త్రోవలో ఏమున్నాయో, ఏమి లేవో అన్నది కూడా తెలీలేదట! తను నడవనట్టుగా, ఎక్కడో లోకంలో వున్నట్లుగా వుండి ఎలాగో ఇంట్లోకి వచ్చి, ఈ బల్లమీద కూలబడి పోయింది. మాకు భయమేసింది.

చింతాలమ్మ 'ఏందమ్మో, అలా వుంది, పట్టణంకి తీసుకెళ్ళు! డాక్టరుకు చూపించు బాగవుద్ది' అంది. బల్లమీద




మన్నికకు, ఆహ్లాదానికి....

పంజు టెక్స్ వారి

♦ మాస్టర్ ♦ ఫాంటెక్స్

ఫైన్ బనియన్లనే వాడండి.

ఆంధ్రా మరియు, ఒరిస్సా ఏజెంట్లు:—
దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం-4.

పడుకున్న పది నిమిషాలకు వళ్ళంతా చెమటలు పోసి వేడిగా వుండింది. సరే ఏమి చేద్దామా అనుకొని మాత్రలు వేసి చూస్తే తగ్గుతుందేమో! అని అవి వేస్తే తగ్గలేదు. టవున్‌కి తీసుకెళితే మాత్రలు, ఇంజక్షన్, టానిక్కులు రాసిచ్చారు. అక్కడనుంచి వచ్చిన తరువాత కూడా తగ్గ లేదు. 10 రోజుల వరకు అన్నమే లేదు. నాకైతే కాళ్లూ, చేతులూ ఆడనట్లయింది. నాకు సాయంగా రవి, చింతా లమ్మ చాలా కష్టపడ్డా రనుకో. 4, 5 రోజుల నుండి బాగా కోలుకొని 'బాగుగా తిరుగుచున్నది. ఇప్పుడు మేమందరం స్థిమితపడ్డాము. ఆ సమయానికి చేతిలో డబ్బులు లేవు. ఏం చేయాలో అర్థం కాలేదు. చింతాలమ్మ తన దగ్గర దాచు కొన్న వంద రూపాయలు తీసుకొచ్చి ఇచ్చింది. పాపం! చింతాలమ్మ, ఇప్పుడే కాదు, ఎప్పుడైనా ఆపద సమయ ములో 'దేముడి'లా వచ్చి ఆదుకుంటుంది. ఇది మన వూరి లోని వారికి నచ్చేది కాదు. గిరిజనుల దగ్గరేంది అప్పు అని, ఆపదలకని తీసుకొనేది - అంటారు. ఇదే విధంగా పక్కింటావిడ అంటూవుంటే, రాధ విని కోపంతో, 'ఏం వాళ్ళు మాత్రం మనుషులు కారా? వారూ మనలాగే పుట్టారు. మనల్ని మన అమ్మలు ఎలా కన్నారో, అలాగే వాళ్ళ అమ్మలూ కంటారు. మన కులం గొప్పదీ, వాళ్ళ కులం తక్కువదీ, అనేది కాదు. మనకు కావల్సింది; మంచి మనసున్న మనిషిని గౌరవించాలి. ఏ కులమయినా మనకు అక్కరలేదు. మనసులేని, మనసు విలువ తెలియని, నీవంటి వాళ్ళకు బుద్ధి చెప్పి, కులం అనే అడ్డు గోడను తొలగించాలి. కులం తక్కువ అని పేద ప్రజలను క్రిందకు నెట్టి, నీలాంటివారు కాలుమీద కాలేసుకొని కూర్చుంటు న్నారు. వారు కష్టపడి తమ రక్తాన్ని చెమటగ చేసుకొని పగలంతా కష్టపడి, పని చేస్తే ఆ వచ్చే డబ్బులకు ఇంత గంజి కాచుకొని తాగుతారు. డబ్బులు ఇవ్వని రోజు, పనికి పోని రోజు పస్తులు. ఆ విధంగా కష్టపడి మీ సరుకులు ఇంటికి తెచ్చి పెడితే కాలుమీద కాలేసుకుని తింటున్నావు. అదలా వుంచు: మేము వాళ్ళ దగ్గర అప్పు తీసుకొంటాము, ఇంకా యేమయినా తీసుకొంటాము. వారు మా బంధువు లనుకొంటాము; మాతోటి మనుషు లనుకుంటాము.

అది సరే, వాళ్ళు మడ్డివాళ్ళు కదా అన్నావు; పెండ్లి ళ్ళప్పుడు విందు భోజనానికి వూరిలో వాళ్ళందరూ వస్తారు కదా! అప్పుడు వంటలు చేసేది యెవరు? వీళ్ళే కదా! పెళ్ళి విందు జరిగేటప్పుడు గబగబా వచ్చి కూర్చొని తన కెంత కావాలో అంత తింటావే! అప్పుడు మడ్డి వాళ్ళు అని గుర్తుకు రారా! ఎలా వస్తారులే? ఆ వంటకాలు చూసి బకాసురునిలా తింటున్నప్పుడు ఏం గుర్తుంటుంది? ఇప్పుడు చెప్పు? గిరిజనులైనా మంచి మనస్సున్న మనుషులని. అంతే కానీ వాళ్ళ నేమైనా అన్నావంటే మంచిది కాదు. ఏమైనా తగవు పెడుతుందేమో అని. కానీ ఆవిడ మన చెప్పిన మాటలు విని నోరు మూసుకొని వెళ్ళింది. అంతకు ముందు వీళ్ళమాటలు విని చింతాలమ్మ వాళ్లు మనింటికి రావడం మానేసారు. రాధ వాళ్ళని మామూలుగా రమ్మని నేనూ చెప్పాను. అప్పటినుంచి ఆ మాట లనడం మానేశారు. అదీ విషయం'' అంది అమ్మ. నేను ఒక నిట్టూర్పు విడిచాను. తర్వాత చాలా సంతోషం కలిగింది. రాధ వారికి బాగా బుద్ధి చెప్పిందన్నమాట. అదియూ గాక మా బంధువులని, మా మనుషులని, మాతోటి వారని చెప్పి కుల, మత, మనే అడ్డుగోడను తొలిగించి అందరూ సమా నులే. మన మందరం ఒకటే, ఒకే తల్లి బిడ్డలం అని ఏనాడు అంటారో ఆ రోజే మన దేశం బాగు పడుతుంది! రాధ చెప్పినట్లుగ మంచి మనస్సున్న వాడు, కులం అని దూరంగా వుండే మనుషులకు తగినట్లుగ బుద్ధి చెప్పాలి. కనుక మన దేశం, మన ప్రజలు సురక్షితంగా వుండా లంటే మనస్సున్నవాళ్ళు ఎవరైతేనేం ముందుకు రావాలి. ముందడుగు వెయ్యాలి. ప్రతి యువతీ యువకులు రాధలా తిరగబడి వారికి బుద్ధి చెప్పాలి. అప్పుడు కాని అందరం ఒకటి కాము. కాబట్టి, ' ఓ యువతీ యువకుల్లారా ముందుకు రండి! ముందడుగు వేయండి!!

